DD9 వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం 29-04-2026

## మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉంది

- ఆధునిక పరికరాలు, శిక్షణపై ప్రత్యేక దృష్టి
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యం
- కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ హామీ
- కేంద్ర మంత్రితో బొక్క బాల్ రెడ్డి భేటీ
- పలు కీలక అంశాలపై సుదీర్ఘ చర్చ



6



# మేడారంలో బెల్లం దోపిడి

## గద్దెలపై వేసిన బెల్లం మళ్లీ షాపులకు....?

- కూలీల ద్వారా జరుగుతున్న అక్రమాలు
- ఎండోమెంట్ అధికారుల మౌనం ఎందుకు..?
- భక్తుల విశ్వాసం వ్యాపారంగా మారుతోందా..?
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

2

తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మలకు భక్తులు ఎంతో భక్తి తో తమ మొక్కులు బంగారం(బెల్లం) రూపంలో తీర్చుకోవడం ఆనవాయితీ కాగా అమ్మవార్లకు బంగారం సమర్పిస్తే కోరిన కోరికలు ఇట్టే నెరవేరుతాయి అని ప్రగాఢ నమ్మకం భక్తులు ఎంతో విశ్వాసంతో పెట్టిన మొక్కులు బంగారం(బెల్లం) ఏమవుతుంది అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది అయితే కొందరు అమ్మిన దుఖానాదారులే మరల కూలీల ద్వారా బెల్లాన్ని తమ షాప్ లకి చేర్చుకుని మరల అమ్ముకుని భక్తుల నమ్మకాన్ని సొమ్ము చేసుకుంటున్నారు అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి



ఏటూర్ నాగారం క్రైమ్,ఏప్రిల్ 28,(డిడి9 వార్త)

## పరిశీలనలో అధికారులు నిర్లక్ష్యం



7

- ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రత్యేక సమగ్ర సవరణ పటిష్టంగా నిర్వహించడం లేదు
- ఇంటింటికీ వెళ్లి సర్వే చేయడం లేదు
- పాత వివరాల ఆధారంగానే కార్యాలయాల్లో కూర్చుని నమోదు చేస్తున్నారు ?
- క్షేత్ర స్థాయి పరిశీలనలో గందరగోళం
- అధికారుల తీరుపై బిజెపి నేత బొక్క బాల్ రెడ్డి ఆగ్రహం

## మణుగూరులో ఇంధన కొరత

### బంకుల వద్ద భారీ క్యూలు...



6

- గంటల తరబడి నిరీక్షణ - వాహన దారుల ఆవేదన..
- చుక్క చమురు కోసం మండుటెండలో గంటల తరబడి పడిగాపులు..



# మేడారంలో బెల్లం దోపిడి

## గద్దెలపై వేసిన బెల్లం మళ్లీ షాపులకు....?

- కూలీల ద్వారా జరుగుతున్న అక్రమాలు
- ఎండోమెంట్ అధికారుల మౌనం ఎందుకు..?
- భక్తుల విశ్వాసం వ్యాపారంగా మారుతోందా..?
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

**తెలంగాణ కుంభమేళాగా ప్రసిద్ధి చెందిన మేడారం సమ్మక్క సారలమ్మలకు భక్తులు ఎంతో భక్తి తో తమ మొక్కులు బంగారం(బెల్లం) రూపంలో తీర్చుకోవడం ఆనవాయితీ కాగా అమ్మవార్లకు బంగారం సమర్పిస్తే కోరిన కోరికలు ఇట్టే నెరవేరుతాయి అని ప్రగాఢ నమ్మకం భక్తులు ఎంతో విశ్వాసంతో పెట్టిన మొక్కులు బంగారం(బెల్లం) ఏమవుతుంది అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది అయితే కొందరు అమ్మిన దుఖానాదారులే మరల కూలీల ద్వారా బెల్లాన్ని తమ షాప్ లకి చేర్చుకుని మరల అమ్ముకుని భక్తుల నమ్మకాన్ని సొమ్ము చేసుకుంటున్నారు అని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి**



**ఏటూర్ నాగారం క్రైమ్,ఏప్రిల్ 28,(డిడి9 వార్త)**

మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరలో భక్తుల విశ్వాసం మధ్య ఒక సంచలన విషయం వెలుగులోకి వస్తోంది. భక్తులు సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులకు మొక్కులు తీర్చేందుకు గద్దెలపై "నిలువెత్తు బంగారం"గా పిలిచే బెల్లం సమర్పిస్తున్నారు. కానీ ఆ బెల్లం నిజంగా దేవతలకే చేరుతుందా..? అనే ప్రశ్నలు ఇప్పుడు ఉత్కంఠ కలిగిస్తున్నాయి. భక్తులు గద్దెలపై వదిలిన బెల్లాన్ని కొంతమంది కూలీలు తలపై మోసుకుని తిరిగి షాపులకు తీసుకెళ్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అదే బెల్లాన్ని మళ్లీ విక్రయానికి పెట్టి వ్యాపారం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారం అందరి కళ్ల ముందే జరుగుతున్నప్పటికీ, ఎండోమెంట్స్ డిపార్ట్ మెంట్ అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు తావిస్తోంది. పూజారుల మాటల్లో కూడా ఇదే విషయం బయటపడుతోంది. గద్దెలపై భక్తులు సమర్పించిన బెల్లం తిరిగి కూలీల ద్వారా షాపులకు వెళ్తోందని వారు చెబుతున్నారు. సాధారణంగా భక్తులు సమర్పించిన బెల్లాన్ని స్థానిక యువకులు సేకరించి అధికారులకు అప్పగించడం ఆనవాయితీ. కానీ భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో ఈ ప్రక్రియలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ధరల విషయానికి వస్తే**

చిన్న బెల్లం ముద్ద రూ.235 వరకు, పెద్ద బుట్టలు (50–70 కేజీలు) రూ.850 వరకు అమ్ముడవుతున్నాయి. ఇలా రోజుకు కొద్దిమంది భక్తుల బెల్లం తిరిగి మార్కెట్ కు చేరితే, దుకాణదారులకు భారీ లాభాలు వస్తున్నాయని స్థానికులు అంటున్నారు. ఇది కేవలం భక్తుల విశ్వాసాన్ని మాత్రమే కాకుండా, ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని కూడా దెబ్బతీస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.








# గింజ కటింగ్ లేకుండా కొనుగోలు జరిపే నియోజకవర్గం పెద్దపల్లి

- **అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు.**
- **రైతు సమస్యలపై రాజీ పడే ప్రసక్తి లేదు.**
- **ప్రతి గింజ కొనుగోలు చేస్తాం.**
- **కొనుగోలు జరిపిన వెంటనే ఖాతాలోకి డబ్బులు జమ.**

**డిడి9వార్త / పెద్దపల్లి ఏప్రిల్ 29:**
పెద్దపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి,రాగినేడు,కూరమపల్లి, అందుగులపల్లి, దేవునిపల్లి, రంగాపూర్,గౌరెడ్డి పేట,ముత్తారం, హన్మంతునిపేట, చీకురాయి గ్రామాల్లో మంగళవారం రోజున సింగిల్ విండో & హాక,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు సెంటర్లను ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు.చింతకుంట విజయరమణ రావు,అనంతరం పెద్దపల్లి మండలం,రంగాపూర్ గ్రామంలో 30 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల నుండి కటింగుల పేరిట కొనుగోలు సెంటర్లలో ధాన్యంను నిలువు దోపిడి చేశారని అన్నారు. ఆరుగాలం కష్టపడి రక్తాన్ని చెమటగా మార్చి రైతులు పండించిన పంటలను కటింగుల పేరిట బిఆర్ఎస్ పెద్దలు దోచుకు తిన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సమస్యల విషయంలో తాను ఏనాడు రాజీ పడేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ విషయంలో రైతులకు కూడా సంపూర్ణ మైన నమ్మకం విశ్వాసం తనపై ఉందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం లోని ప్రతి ఒక్క రైతు కూడా తనను రైతుబిడ్డగా చూడటం సంతోషంగా ఉందన్నారు. రైతుల విశ్వాసం పూర్తిగా చూరగొనడం తన అదృష్టమన్నారు. అయితే రైతు సమస్యలను పరిష్కరించడంలో తన కష్టాన్ని కూడా గుర్తించాలని ఆయన ప్రజలను కోరారు. కొనుగోళ్ల విషయంలో రైస్ మిల్లర్ నుండి ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సన్న వడ్లకు బోనస్ అందించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అలాగే, రైతు భరోసా విషయంలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన కోరారు. విడతల వారిగా రైతు భరోసా ను ప్రభుత్వం విడుదల చేస్తోందని చెప్పారు. అలాగే సెంటర్లలో కొనుగోలు పూర్తయిన వెంటనే ఒకటి రెండు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో గతంలో పోలిస్తే బిఆర్ఎస్ హయాంలో రోజుల తరబడి డబ్బుల కోసం రైతులు పడిగాపులు కాశారని అన్నారు. రైతులు తరచూ వరి పంట కాకుండా పంటల మార్పిడి పై శ్రద్ధ చూపాలని కోరారు. సేంద్రియ ఎరువులను వాడితే భూసారం పెరుగుతుందన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి అలుపెరుగని కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఇంటింటికి ఇసుకను సులభతరం చేసిన ఘనత కూడా తమదేనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు అహోరాత్రులు కష్టపడుతున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ, సింగల్ విండో అధికారులు నూగిల్ల మల్లయ్య, కూర మల్ల రెడ్డి,అరె సంతోష్,కట్కూరి సుధాకర్ రెడ్డి,బండారు రామూర్తి,గుజ్జుల కుమార్, గంట రమేష్,,సందవేనా రాజేందర్,అర్కూటీ సంతోష్, ప్రమేష్, విజయ్,ఆయా గ్రామలా సర్పంచ్ లు మరియు ఉప సర్పంచ్ లు వార్డు సభ్యులు,నాయకులు విజయ్, కుమార్, రాయాలింగు, అంజయ్య సంతోష్, అభిలాష్, కుమార్, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# గిన్నిస్ రికార్డు సాధించిన కరాటే మాస్టర్ చందు

- **20 నిమిషాల్లో 40 కటాలు – ప్రపంచ వేదికపై స్థానిక ప్రతిభ మెరుపు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 28 (డిడి9 వార్త):**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ఫైవ్ ఇంక్లైన్ ప్రాంతానికి చెందిన డ్రాగన్ షోటోకాన్ కరాటే క్లబ్ వ్యవస్థాపకుడు, కరాటే మాస్టర్ పసునూటి చందు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించారు.

ఈనెల 26న హైదరాబాద్ గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కటా కార్యక్రమంలో పాల్గొని, కేవలం 20 నిమిషాల్లో 40సార్లు కరాటే కటా ప్రదర్శన చేసి గిన్నిస్ రికార్డు సాధించారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచే కరాటేపై ఆసక్తితో నిరంతరం సాధన చేస్తూ ఈ స్థాయికి చేరుకున్నానని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల, గురువుల మార్గదర్శకత ఉంటే ఎవరైనా గొప్ప విజయాలు సాధించగలరని పేర్కొన్నారు.

భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ స్థాయి అవార్డులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

చందు ఈ ఘనత సాధించడంపై ఎస్ఎఫ్‌కేఐ ఇండియా చీఫ్ రచ్చ శ్రీను బాబు, పెద్దపల్లి జిల్లా కరాటే అసోసియేషన్ మాస్టర్లు పసునూటి శంకర్, తగరపు శంకర్, కరాటే శ్రీనివాస్, ఒడ్డెపల్లి సురేష్, మంథని నాగరాజు తదితరులు అభినందనలు తెలిపారు.



# బీసీ మహిళల సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వ కొత్త అడుగు

- **100% సబ్సిడీతో కుట్టు మిషన్లు – ఉపాధికి బాటలు**

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 28 (డిడి9 వార్త):**
తెలంగాణలో మహిళల ఆర్థిక సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం మరో కీలక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని రాజాపూర్ గ్రామ ఉపసర్పంచ్ కలవేన శ్రీకాంత్ ముదిరాజ్ తెలిపారు.

బీసీ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 100 శాతం సబ్సిడీపై ఆటోమేటిక్ కుట్టు మిషన్ల పంపిణీ చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ పథకం అమలుకు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ వేగంగా చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.

ప్రతి నియోజకవర్గం నుంచి సుమారు 1000 మంది అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యమని తెలిపారు.

ఈ మిషన్ల ద్వారా మహిళలు ఇంటి వద్ద నుంచే ఉపాధి పొందే అవకాశం లభించి, స్థిరమైన ఆదాయం సంపాదించగలరని చెప్పారు. ముఖ్యంగా గృహిణులు, నిరుద్యోగ మహిళలు, చదువులు మధ్యలో ఆపిన యువతులకు ఇది ఎంతో ఉపయోగకరమని వివరించారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మహిళా సంక్షేమం కోసం తీసుకుంటున్న చర్యలు రాష్ట్రంలో సామాజిక, ఆర్థిక మార్పులకు దోహదం చేస్తాయని తెలిపారు.



# ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘకాలిక ఆదాయం సాధ్యం

- **వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం**

**గోవిందరావుపేట, ఏప్రిల్ 28( డిడి 9 వార్త )**
మంగళవారం రంగాపూర్ రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆత్మ (అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ) మరియు బి.టి.టి ఏటూరునాగారం సహకారంతో ఆయిల్ పామ్ పంట సాగుపై రైతులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి (ఎం ఏ ఓ) జితేందర్ రెడ్డి అధ్యక్షత వహించి రైతులకు ఆధునిక సాగు విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెచ్ఓ శ్రీకాంత్, కెఎన్ బయో సైన్సెస్ మేనేజర్ హేమంత్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ సురేష్ హాజరై ఆయిల్ పామ్ పంట భవిష్యత్ అవకాశాలపై రైతులకు దిశానిర్దేశం చేశారు. అలాగే వ్యవసాయ విస్తరణ అధికారులు డి. దాదాసింగ్, ఎస్. గోపాల్ రెడ్డి, ఎం. సాయి కుమార్, ఆత్మ,కమిటీ సభ్యులు టీ. అహల్య, ఎం. యాదగిరి పాల్గొన్నారు. సమావేశంలో ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత, సాగుకు అనుకూల పరిస్థితులు, నాటే దూరం, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యం, అధిక దిగుబడుల సాధనకు అవసరమైన సాంకేతిక పద్ధతులపై సమగ్రంగా వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహక పథకాలు రైతులకు ఎంతో ఉపయోగకరమని అధికారులు తెలిపారు. అధికారులు మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయం అందించే లాభదాయక పంటగా మారుతుందని, శాస్త్రీయ పద్ధతులు పాటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చని స్పష్టం చేశారు. స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని పంట సాగు, మార్కెట్ అవకాశాలు, ప్రభుత్వ మద్దతుపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతను వినియోగించుకొని రైతులు ఆదాయాన్ని పెంచుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.




# సమాచార హక్కు చట్టాని తుంగలో తొక్కుతున్న విద్యాశాఖ

- **ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్**

**డీ డీ 9 వార్త, ములుగు :**
సమాచార హక్కు చట్టాన్ని తుంగలోకి తొక్కుతున్న విద్యాశాఖ అధికారులు పై చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సోడి అశోక్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ గత మూడు నెలలలో ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న కొన్ని ప్రైవేట్ పాఠశాలకు సమాచార హక్కు చట్టం వేసి వారి యొక్క సమాచారాన్ని తీసుకున్నమని వేస్తే ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదు విద్యాశాఖ అధికారులు ఎందుకు ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారు. ప్రవేట్ యజమానులకు కొమ్ముగాస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రవేట్ యజమాను లు విద్యాశాఖ అధికారులు కుమ్మక్కై విద్యార్థులకు విద్యార్థులకు మోసం చేస్తున్నారని వారు డిమాండ్ చేశారు.
సమాచార హక్కు చట్టం ఇప్పటికైనా ఇవ్వకపోతే విద్యార్థుల సమీకరణ చేసుకొని మండల విద్యాశాఖ కార్యాలయాన్ని ముందు ధర్నా చేపడతామని ఈ సందర్భంగా వారిచ్చేరించారు.

# మల్కాపూర్‌లో రేపు సింగరేణి ఉచిత వైద్య శిబిరం

- గ్రామ ప్రజల ఆరోగ్యానికి ప్రత్యేక చర్యలు – ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 28 (డిడి9 వార్త):**
రామగుండం ఆర్జీ 1 ఏరియా ఆధ్వర్యంలో మల్కా పూర్ గ్రామంలో రేపు (ఏప్రిల్ 29, 2026) ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు అధికార ప్రతినిధి యం. రవీందర్ రెడ్డి తెలిపారు. ప్రభా విత గ్రామాల ప్రజల ఆరోగ్య సంరక్షణలో భాగంగా జీఎం డి. లలిత్ కుమార్ సూచనల మేరకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ శిబిరంలో అనుభవజ్ఞులైన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేయనున్నారు. ముఖ్యంగా ఎండాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పించడంతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించనున్నారు. గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.



# చైల్డ్ సేఫ్టీపై అవగాహన

- పిల్లల భద్రత, మాదకద్రవ్యాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం
- పోలీస్ కమిషనర్ సమక్షంలో తబిత ఆశ్రమంలో క్రీడా సామగ్రి, స్టేషనరీ పంపిణీ
- జూనియర్ కాలేజీ విద్యార్థులకు ప్రత్యేక అవగాహన

**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 28 (డిడి9 వార్త):**
ప్రజా పాలన-ప్రగతి ప్రణా ళికలో భాగంగా రామగుండం లోని తబిత ఆశ్రమంలో "చైల్డ్ సేఫ్టీ - డ్రగ్స్‌కు నో చెప్పండి" అనే అంశంపై అవగాహన కా ర్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ. సంధ్య రాణి ఆధ్వర్యంలో జరిగింది. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.



ఈ సందర్భంగా విద్యార్థులకు పిల్లల భద్రత, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, ఆరోగ్యంపై వాటి ప్రభావం వంటి అంశాలపై అవగాహన కల్పిం చారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆశ్రమంలోని పిల్లలకు క్రీడా సామగ్రి, స్టేష నరీ వస్తువులను పంపిణీ చేసి, విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ప్రోత్సహించా రు. ఇక గోదావరిఖని 1 టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కూడా ఇదే అంశంపై అవగాహన కార్య క్రమం నిర్వహించారు. ఎస్.ఐ. అనూష విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ప్రమాదాలు, సైబర్ నేరాల నివారణ, మహిళలు-బాలల భద్రత వంటి అంశాలపై వివరిం చారు. ఈ కార్యక్రమాల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది, ఆశ్రమ నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రెవెన్యూ ఉద్యోగి ఆప్కా రమేష్ కు అరుదైన గౌరవం..

- పి హెచ్ డి పట్టా పొందడంతో హర్షం వ్యక్తం చేసిన తోటి ఉద్యోగులు,స్నేహితులు.



**మణుగూరు. ఏప్రిల్ 28 (డి డి 9వార్త)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల రెవెన్యూ కార్యా లయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆప్కా రమేష్‌కు అరుదైన గౌరవం దక్కింది. సాధారణ ఉద్యోగిగా విధులు నిర్వహి స్తూ ఉన్నత విద్యపై ఆసక్తి కనబరిచిన ఆయన పిహెచ్‌డీ పట్టా సాధించారు. 2018 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్‌డీ కోర్సులో ప్రవేశం పొందారు. దీర్ఘకాల పరిశో ధన అనంతరం 2026 ఏప్రిల్ 10న పిహెచ్‌డీ పట్టాను అందుకున్నారు.

ఉద్యోగ బాధ్యతలతో పాటు విద్యా భ్యాసాన్ని కొనసాగించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది.

సీనియర్ ప్రొఫెసర్ జాడి ముస లయ్య (మురళీధర్) పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. పరిశో ధనలో క్రమశిక్షణతో ముందుకు సాగి విజయాన్ని అందుకున్నారు. రెవెన్యూ శాఖలో పని చేస్తూనే ఉన్నత చదువులపై దృష్టి పెట్టడం పలువురి కి ఆదర్శంగా మారింది. రమేష్ ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించి విద్యాభ్యాసం అంతా ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో చదివిన ఆప్కా రమేష్ సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. తోటి ఉద్యో గులు ఆయనను అభినందించారు. స్నేహితులు ప్రత్యేకంగా శుభాకాంక్ష లు తెలిపారు. గిరిజన తెగకు చెందిన వ్యక్తిగా భద్రాచలం ఐ టి డి ఏ పరిధి లోని గిరిజన భూముల పరాయిక రణ ఐదవ షెడ్యూల్ అంశంపై పరి శోధన చేసి పిహెచ్‌డీ సాధించడం విశేషంగా భావిస్తున్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ఆయన పట్టుదలతో ఉన్నత స్థాయికి చేరుకు న్నారు. ఉద్యోగం, కుటుంబ బాధ్యత లు, చదువు అన్నింటినీ సమన్వయం చేస్తూ ముందుకు సాగారు. ఆయన కృషి యువతకు ప్రేరణగా నిలుస్తుం దని పలువురు పేర్కొన్నారు. పరిశోధ నలో అనేక సవాళ్లను ఎదుర్కొని విజ యాన్ని అందుకున్నారు. ఉన్నత విద్య సాధనకు వయస్సు అడ్డంకి కాదని నిరూపించారు. పిహెచ్‌డీ పట్టా సాధించడం ఆయన జీవితంలో కీలక మైలురాయిగా నిలిచింది.

రెవెన్యూ శాఖలో ఉద్యోగిగా పని చేస్తూ పరిశోధన పూర్తి చేయడం అరుదైన విషయం. సహచర ఉద్యో గులు కార్యాలయంలో ఆయనకు అభినందనలు తెలిపారు. స్థానికంగా కూడా ఆయన విజయంపై చర్చ జరు గుతోంది. పినపాక మండల ప్రజలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజే శారు. గిరిజన సమాజానికి చెందిన వ్యక్తి ఉన్నత విద్యలో రాణించడం గర్వకారణమని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. పరిశోధన రంగంలో ఆయన చూపిన నిబద్ధత ప్రశంసనీయం. విద్యపై ఆసక్తి ఉంటే ఏ లక్ష్యమైనా సాధ్యమని ఆయన నిరూపించారు. ఆయన విజయాన్ని పలువురు ఆదర్శంగా తీసుకోవాలని సూచిస్తున్నారు. ఉస్మానియా యూ నివర్సిటీ నుంచి పిహెచ్‌డీ పట్టా పొందడం విశేష గౌరవంగా భావిస్తు న్నారు. పరిశోధన పూర్తి చేయడంలో మార్గదర్శకుల సహకారం కీలకమైం దని చెబుతున్నారు. ఆయన సతీమణి ప్రశాంతి, కుటుంబ సభ్యుల ప్రోత్సా హం కూడా విజయానికి కారణమైం ది. పిహెచ్‌డీ సాధనతో ఆప్కా రమేష్ పేరు జిల్లాలో ప్రాధాన్యం పొందింది. ఆయనకు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. విద్యతో వ్య క్తిగత అభివృద్ధి సాధ్యమని ఆయన నిరూపించారు. సాధారణ ఉద్యోగి నుంచి డాక్టరేట్ పొందిన వ్యక్తిగా గుర్తింపు పొందారు. ప్రొఫెసర్ కృష్ణ కుమారి సహకారంతో

ఆప్కా రమేష్ విజయంతో గిరిజన యువతలో కొత్త ఉత్సాహం నెలకొంది. ఉన్నత లక్ష్యాలు ఉంటే కష్టపడి సాధించవచ్చని ఆయన జీవితం సందేశం ఇస్తోంది.

# అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

- అంగన్వాడీ సేవలపై ప్రశంసలు – 48వ డివిజన్ కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలాదేవి తిరుపతి



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 28 (డిడి9 వార్త):**
రామగుండం నగరంలోని స్థానిక చంద్రబాబు కాలనీ అంగన్వాడీ సెంటర్‌లో ఈరోజు గ్రాడ్యుయేషన్ డే మరియు ఈసీసీడే వేడుకలు ఉత్సా హంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమానికి 48వ డివిజన్ కార్పొరేటర్ రేణుకుంట్ల నిర్మలాదేవి తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... చిన్నారుల ప్రారంభ విద్య దశ ఎంతో ముఖ్యమని, అంగన్వాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని పేర్కొన్నారు. కార్యక్రమం లో భాగంగా చిన్నారులు పాటలు, నృత్యాలు, వినోదాత్మక ప్రదర్శనలతో అందరిని ఆకట్టుకున్నారు. చిన్నారు లకు సర్టిఫికెట్లు అందజేసి ప్రోత్సహిం చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, తల్లిదండ్రులు, ఆర్‌పీలు మరియు స్థానికులు పాల్గొని చిన్నారులను ఉత్సాహపరిచారు. కా ర్యక్రమం ఆనందభరిత వాతావరణం లో సాగింది.

# ఉత్సవ కమిటీ ఎంపిక – మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు

- చైర్మన్ ఎర్రంగారి సురేష్

**మంగపేట ఏప్రిల్ 28డీడీ 9 వార్త**
శ్రీ మల్లూరు లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవ కమిటీని మరోసారి ఏర్పాటు చేశారు. పాత కమిటీకే రెండోసారి అవకాశం కల్పించి నందుకు రాష్ట్ర మంత్రి సీతక్క కి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే జిల్లా పార్టీ అధ్య క్షులు పైడాకులు అశోక్ , మండల పార్టీ అధ్యక్షులు జయరామ్ రెడ్డి , సోమన్న కి కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ ఉత్సవ కమిటీకి చైర్మన్‌గా యర్రం గారి సురేష్ ని ని యమించగా, సహ చైర్మన్‌గా నాసిరె డ్డి నాగిరెడ్డి ని ఎంపిక చేశారు. ఇతర సభ్యులుగా మండవరామకృష్ణ, దామెర సారయ్య, పల్నాటి సత్యం, వేమ రవి, చందర్లపాడు శ్రీనివాస్, పూజా నరేందర్, బోడ గురవయ్య, కాటబోయిన నరసింహారావు, బొడ్డు సుధాకర్, సాయం అనిత తదితరుల తో కలిపి మొత్తం 13 మందిని కమి టీలోకి ఎన్నుకున్నారు. ఈ సందర్భం గా కొత్త కమిటీ సభ్యులు సమిష్టిగా



పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు.





# 47 వ డివిజన్లో మేయర్ పర్యటన

- గద్దెలు, చెట్ల తొలగింపు -జేసీబీతో నాలా పూడిక తొలగింపు పనులు
- ప్రజలు సహకరించాలని మేయర్ విజ్ఞప్తి



**పెద్దపల్లి బ్యూరో, ఏప్రిల్ 28 (డిడి9 వార్త):**
రామగుండం నగరంలో వీధులు విశాలంగా ఉంచుకోవాలని మేయర్ మహంకాళి స్వామి ప్రజలను కోరారు. మంగళవారం 47వ డివిజన్ మార్కండేయ కాలనీలో స్థానిక కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి, నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంటి ముందు గద్దెలు, మెట్లు నిర్మించడం, చెట్ల కొమ్మలు, పిచ్చి చెట్లతో దారి మూసుకుపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. ఎంఎల్ఏ రాజ్ ఠాకూర్ సూచనల మేరకు వార్డు సందర్శన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నగర పాలక సంస్థపై ఆర్థిక భారం లేకుండా డ్రైనేజ్ పూడిక తొలగింపు, పిచ్చి చెట్ల నిర్మూలన వంటి ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మిగిలిన ప్రాంతాల్లో కూడా రోడ్లు, యూగీడీ పనులు పూర్తి చేస్తామని, హనుమాన్ గుడి వీధిలో కల్వర్ట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జేసీబీ యంత్రాలతో నాలా పూడిక తొలగింపు, పిచ్చి చెట్ల తొలగింపు, ఆక్రమణల తొలగింపు పనులు చేపట్టారు. రోడ్లపైకి వేలాడుతున్న చెట్ల కొమ్మలను నరికివేసి వీధులను విశాలంగా చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రమాదంలో
## తీవ్ర గాయాలతో చిన్నారి కావ్యశ్రీ

- 50 వేల ఆర్థిక సహాయం
- అండగా నిలిచిన అంబటి వినయ్

**గోవిందరావుపేట, ఏప్రిల్ 28 (డి డి 9 వార్త)**
బాల్యపు అమాయకత్వంతో ఆడిపాడాల్సిన ఎనిమిదేళ్ల చిన్నారి జీవితంలో విద్యుత్ ప్రమాదం విషాదాన్ని నింపింది. మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన లావుడియా వాగా , కుమార్తె కొద్దిరోజుల క్రితం వాళ్ళ అమ్మమ్మ వాళ్ళ ఇంటిదగ్గర ఆడుకుంటున్న క్రమంలో విద్యుత్ ప్రమాదానికి గురైంది.ఈ దుర్ఘటన ఓ నిరుపేద రైతు కుటుంబాన్ని కన్నీరుమున్నీరుగా మార్చింది. తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతున్న లావుడియా కావ్యశ్రీ పరిస్థితి స్థానికులను కలచివేస్తోంది.

ఈ హృదయ విదారక ఘటన తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు అంబటి వినయ్ వెంటనే స్పందించారు. మంగళవారం ఆసుపత్రికి చేరుకుని ఐసీయూలో చికిత్స పొందుతున్న చిన్నారిని పరామర్శించారు. పాప ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.

కూతురు పరిస్థితిని చూసి దుఃఖసాగరంలో మునిగిపోయిన తల్లిదండ్రులను అంబటి వినయ్ ఓదార్చారు. “ధైర్యంగా ఉండండి... కావ్యశ్రీ కోలుకునే వరకు నేను మీకు అండగా ఉంటాను” అంటూ భరోసా కల్పించారు.

పేద రైతు కుటుంబానికి వైద్య ఖర్చులు భారంగా మారిన వేళ, మానవత్వంతో ముందుకొచ్చిన అంబటి వినయ్ తక్షణ సాయంగా రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేసి తన పెద్దమనసును చాటుకున్నారు. ఈ సాయం కేవలం డబ్బు మాత్రమే కాదు... కష్టాల్లో ఉన్న కుటుంబానికి ధైర్యాన్నిచ్చిన మానవీయ హస్తమైంది. చిన్నారి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన ఆయన, బాధిత కుటుంబానికి భవిష్యత్తులో కూడా అన్ని విధాల సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. కావ్యశ్రీ కోలుకోవాలని... స్వరం ఇప్పుడు మండలమంతా వినిపిస్తోంది.

# బాల్య వివాహాల నివారణ పై అవగాహన సదస్సు..

- బాల్య వివాహాలతో భవిష్యత్తు అంధకారం --- డీఎస్పీ రవీందర్ రెడ్డి.

**మణుగూరు. ఏప్రిల్ 28 (డి డి 9వార్త)**
భద్రాద్రి జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని బాపనకుంటలో బాల్య వివాహాల నివారణ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మణుగూరు సబ్ డివిజనల్ పోలీసు అధికారి రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. చిన్న వయసులో వివాహాలు చేసుకోవడం వలన ఆరోగ్య సమస్యలు ఏర్పడడం ,చదువులు మధ్యలో నిలిచిపోవడం, భవిష్యత్ అవకాశాలు తగ్గిపోవడం వంటి సమస్యలు ఎదురవుతాయని ఆయన తెలిపారు. ఎవరైనా బాల్య వివాహాలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. చదువుకునే వయసులో ఆకర్షణలకు లోనవకుండా ఏకాగ్రతతో చదువుపై దృష్టి పెట్టాలని, పై చదువులు చదివి మంచి ఉద్యోగం సంపాదించి జీవితంలో స్థిరపడి కన్న తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు, ఉన్న ఊరికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన తెలియజేశారు.



ఈ కార్యక్రమంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి, సిఐ నాగబాబు,మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, ఎస్సై శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా బోరు వేయించేందుకు స్థల పరిశీలన

- స్థానికులతో కలిసి స్థల పరిశీలన చేసిన ఉప సర్పంచ్ కొండా

**బోనకల్,ఏప్రిల్ 28,(డీడీ9 వార్త):**
బోనకల్ గ్రామంలో త్రాగు నీటి సమస్య తలెత్తకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని గ్రామ సర్పంచ్ భానోత్ జ్యోతి,ఉప సర్పంచ్ కొండా తెలిపారు. అందులో భాగంగా బోనకల్ గ్రామంలోని 1వ వార్డులో తాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు బోర్‌వెల్ ఏర్పాటు చేయడానికి స్థలాన్ని గ్రామ పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ కొండ స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడిన కొండ వేసవి కాలంలో నీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సరైన ప్రదేశంలో బోర్ వేయించి ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.స్థల పరిశీలన కార్యక్రమంలో ఎర్నెస్ట్ పాల్,గ్రామ పెద్దలు యార్లగడ్డ రమేష్, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామస్థులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.గ్రామంలో నీటి కొరతను పూర్తిగా నివారించేందుకు బోనకల్ గ్రామపంచాయతీ పాలకవర్గం తీసుకుంటున్న చొరవకు అభినందనలు తెలియజేశారు.





# గండిపేట గండిమైసమ్మ దేవాలయంలో నార్సింగి ఎస్ హెచ్ ఓ తనిఖీలు

- భక్తుల భద్రతే ముఖ్యం
- సిసి కెమెరాలు,లైటింగ్ ఏర్పాటుకు ఆదేశం

**రాజేంద్రనగర్ ఏప్రిల్ 28 డిడి 9 వార్త**

నేరాల నివారణ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో భాగంగా,మంగళవారం నార్సింగి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ జి.హరి కృష్ణ రెడ్డి గండిపేటలోని ప్రసిద్ధ గండిమైసమ్మ దేవాలయాన్ని సందర్శించారు.ఈ పర్యటనలో ఆయనతో పాటు సెక్టార్ ఎస్ఐ శ్రీరామ్ గోపి కూడా పాల్గొన్నారు. దేవాలయ ప్రాంగణమంతా కలియతిరిగిన ఎస్ హెచ్ ఓ, అక్కడ ఉన్న ప్రస్తుత భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.అనంతరం దేవాదాయ శాఖ అధికారి మాణిక్ ప్రభుతో భద్రతా అంశాలపై చర్చించారు. దేవాలయ పరిసరాల్లోని అన్ని ముఖ్యమైన ప్రదేశాల్లో, భక్తులు ఎక్కువగా తిరిగే ప్రాంతాల్లో వెంటనే సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని,అలాగే దేవాలయం లోపల మరియు వెలుపల తగినంత లైటింగ్ (వెలుతురు)ఉండేలా చూడాలని సూచించారు.చీకటిగా ఉన్న ప్రాంతాల్లో అదనపు లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా అసాంఘిక కార్యకలాపాలకు తావులేకుండా చేయవచ్చని పేర్కొన్నారు.భక్తుల రక్షణతో పాటు దేవాలయ ఆస్తుల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ సూచనలపై స్పందించిన దేవాదాయ శాఖ అధికారి, పోలీసుల సూచనల మేరకు తక్షణమే తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, ప్రశాంతమైన వాతావరణంలో దర్శనం చేసుకునేలా నిరంతరం నిఘా కొనసాగుతుందని ఈ సందర్భంగా ఎస్ హెచ్ ఓ హరి కృష్ణ రెడ్డి తెలిపారు.



## మణుగూరులో ఇంధన కొరత

# బంకుల వద్ద భారీ క్యూలు...





- గంటల తరబడి నిరీక్షణ - వాహన దారుల ఆవేదన..
- చుక్క చమురు కోసం మండుటెండలో గంటల తరబడి పడిగాపులు..
- పెట్రో కొరత లేదు,వదంతులు నమ్మవద్దు. -- బంకుల అసోసియేషన్ స్పష్టం.
- కళ్ళముందు కనపడుతున్నా కొరత లేదనడం హాస్యాస్పదం --- సి పి ఎం.

**మణుగూరు. ఏప్రిల్ 28 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణంలో ఇంధన కొరత వాహనదారులకు చుక్కలు చూపిస్తోంది.పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం కారణంగా రాబోయే రోజుల్లో ఇంధన సరఫరా తగ్గుతుందన్న ప్రచారంతో మంగళవారం బంకుల వద్ద జనం ఎగబడ్డారు. గత రెండు రోజులుగా పట్టణంలోని రెండు ప్రధాన బంకుల్లో సరఫరా నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు.సోమవారం రాత్రి స్టాక్ తీసుకుని ట్యాంకర్లు రావడంతో విషయం తెలుసుకుని మంగళవారం తెల్లవారు జాము నుంచే కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరడంతో రద్దీ విపరీతంగా పెరిగిపోయి గందరగోళ పరిస్థితి నెలకొంది. చుక్క చమురు కోసం గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో గల మరో బంకులో వింత దృశ్యాలు కనిపించాయి. ప్రజల్లో ఇంధన కొరత భయాలతో సాయిన్ని వెంకటేశ్వరరావు పెట్రోల్ బంకు వద్ద వాహనదారులతో పాటు చేతిలో క్యాన్లతో పెద్ద సంఖ్యలో వచ్చి బారులు తీరారు.మునుముందు సరఫరా నిలిచిపోతుందనే ఆందోళనతో జనాలు పోటీ పడి డీజిల్, పెట్రోల్ ను నిల్వ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో వాహనదారులకే కాకుండా క్యాన్లకు కూడా క్యూలైన్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది.మణుగూరు పెట్రో బంకుల అసోసియేషన్ డీలర్లు మాట్లాడుతూ.. పినపాక నియోజకవర్గ వ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ కు ఎలాంటి కొరత లేదని, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మి వాహన దారులు ఒకేసారి బంకులకు రావడంతో విపరీతమైన రద్దీ పెరుగుతోందని తెలిపారు. చమురు నిల్వలు నిరంతరం అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వారు వివరించారు.అనవసరంగా ఇంధనాన్ని నిల్వ చేయవద్దని,దయచేసి సహకరించాలని నిర్వాహకులు కోరారు. పెట్రోల్ డీజిల్ దొరక్క సామాన్య ప్రజలు అల్లాడుతుంటే కొరత లేదని ప్రభుత్వం చెప్పడం హాస్యాస్పదంగా ఉందని సిపిఎం మణుగూరు మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు విమర్శించారు. పెట్రోలు బంకుల వద్ద గంటల తరబడి వాహనదారులు పడిగాపులు కాస్తున్నా పాలకులు స్పందించకపోవడం దారుణమన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఇంధన సరఫరాను పునరుద్ధరించాలని, ప్రజల ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.




# నేడు పదవ తరగతి పరీక్షల ఫలితాలు

**బోనకల్,ఏప్రిల్ 28,(డీడీ9 వార్త):**

తెలంగాణలోని లక్షలాది మంది విద్యార్థులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్న పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదలకు ముహూర్తం దాదాపు ఖరారైంది. రేపు బుధవారం మధ్యాహ్నం ఈ ఫలితాలను వెల్లడించేందుకు ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారులు సర్వం సిద్ధం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా మార్చి 14న ప్రారంభమైన పదో తరగతి ప్రధాన పరీక్షలు.. ఈ నెల 13వ తేదీతో విజయవంతంగా ముగిశాయి.సుమారు 5.15 లక్షల మంది రెగ్యులర్ విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు.పరీక్షలు ముగిసిన వెంటనే విద్యాశాఖ యుద్ధప్రాతిపదికన మూల్యాంకన ప్రక్రియను చేపట్టింది. ఈ నెల 23వ తేదీ నాటికే జవాబు పత్రాల మూల్యాంకనం పూర్తికావడంతో.. ఫలితాలను అనుకున్న సమయం కంటే ముందే విడుదల చేయాలని అధి కారులు నిర్ణయించారు.వాస్తవానికి మే మొదటిఓ వారంలో ఫలితాలు విడుదల చేయాలని భావించినప్పటికీ, విద్యా ర్థులపై ఒత్తిడి తగ్గించేందుకు, పై చదువుల ప్రవేశాల కు వీలుగా ఈ నెల 29నే ఫలితాలను విడుదల చేసేందుకు రంగం సిద్ధ మైంది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నుండి కూడా సానుకూల స్పందన లభించినట్లు సమాచారం. ఈ ఏడాది ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు అధికారికంగా విడుదల చేయనున్నారు. ఇప్పటికే మార్కుల నమోదు,సాంకేతిక తనిఖీలు పూర్తి కావచ్చాయని, విద్యార్థులు తమ ఫలితాలను అధికారిక వెబ్ సైట్లలో చూసుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని విద్యాశాఖ తెలిపింది.bse.telangana.gov.in లో చూడవచ్చు

# మత్స్యకారుల సంక్షేమానికి కేంద్రం కట్టుబడి ఉంది





- ఆధునిక పరికరాలు, శిక్షణపై ప్రత్యేక దృష్టి
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమే లక్ష్యం
- కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ హామీ
- కేంద్ర మంత్రితో బొక్క బాల్ రెడ్డి భేటీ
- పలు కీలక అంశాలపై సుదీర్ఘ చర్చ

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 28 డిడి 9 వార్త**

భారత ప్రభుత్వ మత్స్య, పశుసంవర్ధక,పాడి పరిశ్రమ పంచాయతీ రాజ్ శాఖ కేంద్ర మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ (లాలన్ సింగ్)ను బీజేపీ నాయకులు బొక్క బాల్ రెడ్డి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోని మత్స్యకారుల సంక్షేమం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం యువతకు ఉపాధి అవకాశాలపై సుదీర్ఘంగా చర్చించారు.తెలంగాణలో మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని బొక్క బాల్ రెడ్డి ఈ సందర్భంగా మంత్రిని కోరారు.మత్స్యకారులకు ఆధునిక పరికరాల సరఫరా, శాస్త్రీయ పద్ధతుల్లో చేపల పెంపకంపై శిక్షణ మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరముందని వివరించారు.మత్స్య రంగం కేవలం ఒక వృత్తిగానే కాకుండా,గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మార్చే శక్తిగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువత మత్స్య రంగం వైపు ఆకర్షితులయ్యేలా ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలని,నైపుణ్య శిక్షణ ద్వారా వారికి స్వయం ఉపాధి కల్పించాలని విన్నవించారు. బొక్క బాల్ రెడ్డి వివరించిన అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో మత్స్య రంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం ఉంటుందని,మత్స్యకారుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోనే శ్రీకాంత్ రెడ్డి, రాజేంద్రనగర్ బీజేపీ జనరల్ సెక్రెటరీ పవన్, తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రత్యేక సమగ్ర సవరణ పటిష్టంగా నిర్వహించడం లేదు

- పరిశీలనలో అధికారులు నిర్లక్ష్యం
- ఇంటింటికీ వెళ్లి సర్వే చేయడం లేదు
- పాత వివరాల ఆధారంగానే కార్యాలయాల్లో కూర్చుని నమోదు చేస్తున్నారు ?
- క్షేత్ర స్థాయి పరిశీలనలో గందరగోళం
- బిఎల్ఓలకు శిక్షణ కరువు
- అధికారుల తీరుపై బిజెపి నేత బొక్క బాల్ రెడ్డి ఆగ్రహం

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 28 డిడి 9 వార్త**

రాజేంద్రనగర్ శివరాంపల్లి లో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక పరిశీలన కార్యక్రమం అధికారుల నిర్లక్ష్యం వల్ల అర్హులైన వేలాది మంది ఓటర్లు తమ హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని స్థానిక బీజేపీ సీనియర్ నాయకుడు బొక్క బాల్ రెడ్డి ఆరోపించారు.మంగళవారం ఆయన శివరాంపల్లి, ఉప్పరపల్లి ప్రాంతాల్లో జరుగుతున్న,ఓటర్ల జాబితాకు సంబంధించి ప్రత్యేక సమగ్ర సవరణ పటిష్టంగా నిర్వహించడం లేదని ఈ కార్యక్రమాన్ని క్షేత్ర స్థాయి పరిశీలనను స్వయంగా పర్యవేక్షించి, అధికారుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న బీఎల్ఓలకు యాప్ వినియోగంపై కనీస అవగాహన లేకపోవడం, సరైన శిక్షణ ఇవ్వకపోవడం వల్ల ప్రక్రియ మొత్తం అస్తవ్యస్తంగా మారిందని మండిపడ్డారు.వందల ఇళ్లు ఉన్న బూత్‌లలో కేవలం కొద్ది మంది ఓటర్ల వివరాలు మాత్రమే నమోదు కావడం అధికారుల వైఫల్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. అధికారులు ఇంటింటికీ వెళ్లి సర్వే చేయకుండా,పాత వివరాల ఆధారంగానే కార్యాలయాల్లో కూర్చుని నమోదు చేస్తున్నారని ఆరోపించారు.పక్క ప్రాంతాల్లో ఓటర్ల పరిశీలన వేగంగా జరుగుతుంటే,శివరాంపల్లి, ఉప్పరపల్లి,పరిధిలో మాత్రం నత్తనడకన సాగడం వెనుక అంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు.తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి, ప్రతి ఇంటికి వెళ్లి సమగ్రంగా సర్వే నిర్వహించాలని, లేనిపక్షంలో ప్రజాస్వామ్య హక్కులను కాపాడటం కోసం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

బిజెపి నాయకులు,సోల్కర్ రెడ్డి, హరికిషన్ జి,బాబురావు, శ్రీకాంత్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, పవన్ కుమార్,మున్సిపల్ అధికారులు బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుంది

**గోవిందరావుపేట (పస్రా), ఏప్రిల్ 28**



డ్రగ్స్ వినియోగం యువత బంగారు భవిష్యత్తును నాశనం చేస్తుందని, సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఎస్ ఐ తాజుద్దీన్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా ఎస్ ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకేన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ రవీందర్ సూచనల మేరకు.పసర సిఐ దయాకర్ పర్యవేక్షణలో ఎస్ ఐ తాజుద్దీన్ పోలీస్ శాఖ మరియు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా గోవిందరావుపేట మండలంలోని రంగాపురం గ్రామంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాకారుల ద్వారా నృత్య ప్రదర్శనలు నిర్వహిస్తూ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బాలల భద్రత, సంరక్షణ మరియు డ్రగ్స్ నిర్మూలన వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి అధికారులు అధ్యక్షత వహించి, కార్యక్రమ లక్ష్యాలను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ తాజుద్దీన్. మరియు ఐసిడిఎస్ సిడిపిఓ విజయ మాట్లాడుతూ, “బాలికలు అనవసరమైన ఆకర్షణలకు లోనైతే వారి అందమైన భవిష్యత్తు అంధకారంలోకి వెళ్లే ప్రమాదం ఉంది” అని హెచ్చరించారు. యువతలో సరైన అవగాహన, నైతిక విలువలు పెంపొందించడం సమాజ అభివృద్ధికి అత్యంత అవసరమని తెలిపారు. కిశోర బాలికలు తమ ఆరోగ్యం, భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచిస్తూ, వ్యక్తిగత పరిశుభ్రత, సమతుల్య ఆహారం, శుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని వివరించారు. చిన్న వయస్సులో కలిగే ప్రేమ, ఆకర్షణ వంటి భావోద్వేగాలను అర్థం చేసుకుని బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో మొబైల్ వినియోగంపై నియంత్రణ అవసరమని, అనుమానాస్పద వ్యక్తులతో ఆన్లైన్‌లో సంబంధాలు పెట్టుకోవద్దని హెచ్చరించారు. అలాగే బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, అవి బాలికల భవిష్యత్తును దెబ్బతీస్తాయని పేర్కొన్నారు. బాలలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టాల గురించి వివరించి, ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. డ్రగ్స్ వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, సమాజంలో డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. చివరగా, 18 సంవత్సరాల లోపు బాలబాలికలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ టోల్ ఫ్రీ నంబర్లు 1098 / 112 కు కాల్ చేయాలని సూచించారు “ఈ కార్యక్రమంలో సర్పంచ్ సమ్మక్క, ఉప సర్పంచ్ శ్రీను, ఐసిడిఎస్ సీడీపీవో విజయ, సోషల్ వర్కర్ జ్యోతి, డీసీపీఓ ఓంకార్, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు, గ్రామ పెద్దలు, కౌన్సిలర్ సంధ్య పోలీసు సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది,యువత గ్రామస్తులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# డీజిల్ పెట్రోల్ కృత్రిమ కొరతను సృష్టిస్తున్న యజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి

- సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గిరి డిమాండ్

**బోనకల్,ఏప్రిల్ 28,(డీడీ9 వార్త):**

బోనకల్, మధిర, ఎర్రుపాలెం ఏరియా పెట్రోల్ బంకులో పెట్రోల్ డీజిల్ ఉన్నప్పటికీ కృత్రిమ కొరతను సృష్టించి వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు వై గిరి అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికా ఇజ్రాయిల్ ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధ సంక్షోభాన్ని దృష్టిలో పెట్టుకొని బంకు యాజమాన్యం డీజిల్ పెట్రోల్ కొరతను సృష్టిస్తూ ప్రయాణికులను వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు, జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ డిజిల్ పెట్రోల్ కొరతను నివారించటంలో పూర్తిగా వైఫల్యం చెందారన్నారు.వాహనదారులకు ఇబ్బందులకు అసౌకర్యం గురి చేస్తు కృత్రిమ కొరతను సృష్టిస్తూన్న యాజమాన్యాలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు,ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని సంబంధిత శాఖ అధికారులు స్పందించి పెట్రోల్ డీజిల్ కొరత లేకుండా చూడాలని బ్లాక్ మార్కెట్ సృష్టించే శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమాలకు పాల్పడే బంక్ యజమానుల లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.





# గ్రామాల అభివృద్ధిలో ఉపసర్పంచులు భాగం కావాలి..

**ఏప్రిల్ 28 డిడి9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండలంలో ఉపసర్పంచ్ ల మండల స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఉప సర్పంచ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.కె. సరేఫుద్దిన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొట్ల కార్తీక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఉపసర్పంచులు బుగ్గ పాల్గొనాలని సూచించారు. ఉపసర్పంచ్లు ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం వెంకటాపురం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. మండల అధ్యక్షుడిగా వీరాపురం ఉప సర్పంచ్ గుండెల ప్రశాంత్ యాదవ్, గౌరవ అధ్యక్షుడిగా పాత్ర పురం ఉపసర్పంచ్ కొప్పుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా సురవీడు ఉపసర్పంచ్ కురుసంమురళి, ఉపాధ్యక్షురాలిగా వి ఆర్ కె పురం ఉపసర్పంచ్ పూనం రాజేశ్వరి, కోశాధికారిగా ఉప సర్పంచ్ రేగా లలితలను ఎన్నుకున్నట్లు తెలిపారు. మండలం లోని 14 గ్రామాల ఉపసర్పంచులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయతీలకు విడుదలయ్యే నిధులను సద్వినియోగం చేసుకుంటూ ప్రజల ఆదరణ పొందే విధంగా ఉపసర్పంచులు కీలక పాత్ర పోషించాలని సమావేశంలో తీర్మానించారు.



# పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోరాదు

- ఎస్సై ఇనిగాల వెంకటేష్

**కన్నాయిగూడెం(డి డి9 వార్త)**

కన్నాయిగూడెం మండలం లో గల ఏటూరు గ్రామంలో వాహనాలు తనికి చేస్తుండగా TS 25 T6822 ఆటోలో 15 మంది ప్రయాణికులను ఎక్కించుకున్న వాహనం గల వ్యక్తికి భారీ జరిమానా విధించి కేసు నమోదు చేసినట్టు ఎస్సై వెంకటేష్ తెలిపారు. డ్రైవర్లు ఇది గమనించి పరిమితి మించి ఎక్కువమందిని ఎక్కించి ప్రయాణం చెయ్యరాదు. వాహనం అతివేగంగా వెళ్ళరాదు అని అన్నారు.వేగంకన్న ప్రాణం మిన్న ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.పరిమితి మించి ఎక్కువమందితో ప్రయాణం చేస్తే కటిక చర్యలు తీసుకుంటాము అని అన్నారు.